**అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ విజయవాడ నార్త్ జోన్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 18-04-2017.**

# <u>క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న పది మంది వ్యక్తులు అరెస్టు</u>

నగరంలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతుంరని వచ్చిన సమాచారం మేరకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధి కేదారేశ్వరపేట మ్యాంగోమార్కెట్‌లోని లక్ష్మీ సాయి గణేష్ స్నూకర్ పాయింట్ (గేమ్స్‌జోన్) ను కేంద్రంగా చేసుకుని గత కొంత కాలంగా సెల్‌ఫోన్‌లు ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు వచ్చిన పక్క సమాచారం మేరకు సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ వారు రైడ్ చేయగా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న పది మంది నిందితులను ది. 18.04.2017న సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణ గారు వారి సిబ్బందితో కలసి అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 67,430/- నగదు, 9 సెల్‌ఫోన్‌లను మరియు మూడు బైకులను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.... 1) సత్యన్నారాయణపురం, పెజ్జోనిపేటకు చెందిన వైకుంటపు సుధీర్ (32సం) స్టేట్ బ్యాంక్ నందు ఉద్యోగం చేస్తుంటాడు. సులువుగా డబ్బులు సంపాధించాలనే ఉద్ధేశంతో ప్రస్తుతం ఐ.పి.యల్ క్రికెట్ లీగ్ జరుగుతుండటంతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి డబ్బులు సంపాధించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే తనకు కేదారేశ్వరపేటలో స్నూకర్‌పాయింట్ నిర్వహించే పొలుసు కామయ్య పరిచయం అయ్యాడు. వీరు ఇద్దరు కలిసి ఈ స్నూకర్ పాయింట్‌ను కేంద్రంగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించడం మొదలుపెట్టినారు.

ఈ క్రమంలో వీరి మిత్రులు గోకాడ వెంకటేష్ (28సం॥), షేక్ వలీ(24సం॥), దనాని రవికుమార్ (20సం॥), కొండా యుగందర్ (29సం॥), పడవల సురేష్ కుమార్ (28సం॥), లఘుతోటి శ్రీకాంత్ (25సం॥), పగడాల సాయిసతీష్(20సం॥) మరియు ప్రతిపాటి నాగేంద్ర (31సం॥)లు కలిసి స్నూకర్ పాయింట్‌లో క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్నారు. వీరందరు వివిధ పనులు చేసుకుంటూ జీవిస్తుంటారు. వీరు సులబంగా డబ్బును సంపాధించాలనే ఉద్ధేశంతో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ది. 17.08.2017న రాత్రి సమయంలో హైదరాబాదు సన్‌రైజర్స్ బృందానికి మరియు కింగ్స్‌లెవన్ పంజాబ్‌కు మధ్య మ్యాచ్ జరుగుతున్న సమయంలో సత్యనారాయణ పురం పోలీసు వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణ గారు వారి సిబ్బందితో కలసి రైడ్ చేసి స్నూకర్ పాయింట్‌ను కేంద్రంగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న పది మంది నిందితులను అదుపులోనికి తీసుకుని వారివద్ద నుండి రూ. 67,430/-నగదు, 9 సెల్‌ఫోన్‌లను మరియు మూడు బైకులను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది. మరోక నిందితుడు పరారిలో ఉన్నాడు.

--xx--